# PJ NEWS — Power of Journalism
# పవర్ ఆఫ్ జర్నలిజం

/PJNEWS www.pjnewslive.com



కావలెను

ఆంధ్రా మరియు తెలంగాణ రాష్ట్రాలకు కో ఆర్డినేటర్లు, స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు, ఫ్రింగర్లు కావలెను


93477 26601

Google Play



Circulated at : Hyderabad, Guntur, Vijayawada, Prakasam, Anantapur, Nellore, YSR Kadapa, Visakhapatnam, East & West Godavari Districts.

అమరావతి | ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | శనివారం 05 ఆగస్టు 2023 | సంపుటి : 9 | సంచిక: 96 | పేజీలు : 4 | వెల : రూ. 2/-

## ఇకపై పరీక్షల్లో కాపీకొట్టి పట్టుబడితే జైలుకే..

- పరీక్షల్లో కాపీ కొడితే 10 కోట్లు జరిమానా, జీవిత ఖైదు
- పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ చేయడాన్ని క్షమించరాని నేరంగా పరిగణిస్తూ నాన్ బెయిలబుల్ కేసుగా నమోదు
- కాంపిటీటివ్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్న ఉద్దేశంతోనే ఈ బిల్లు

2

# పుంగనూరులో రణరంగం




- చంద్రబాబు పుంగనూరు పర్యటన తీవ్ర ఉద్రిక్తం
- చంద్రబాబు ర్యాలీని అడ్డుకునేందుకు యత్నాలు
- ఘనంగా స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు

పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, చిత్తూరు

టీడీపీ అధినేత చంద్రబాబు తన మాటల్లో పదును పెం చారు. ఓవైపు నారా లోకేశ్ యువగళంతో కదం తొక్కు తుండగా, మరోవైపు చంద్రబాబు రాయలసీయ ప్రాజెక్టుల సందర్శన పేరుతో వైసీపీ నేతలపై

# ఈ రాక్షస పాలన నుండి రాష్ట్రాన్ని బయట పడేయాలి



- తెలంగాణ బలిదానాలకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే అసలైన నివాళి: పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్య
- ఏపీ అభివృద్ధి చెందితే తప్ప ఇక్కడి నుండి తెలంగాణకు వలసలు ఆగవని వ్యాఖ్య
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి తెలంగాణకూ అవసరమని వెల్లడి
- తెలంగాణ కోసమే ఏపీకి వెళ్తున్నట్లు తెలంగాణ యువతకు చెప్పానన్న పవన్ కల్యాణ్
- అందుకే ఎన్డీయేలోకి స్వాగతమని వెల్లడి

పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, మంగళగిరి

తాను రెండు దశాబ్దాల సినిమా పెట్టుబడిని ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడిగా పెడుతున్నానని, మనం తెలంగాణకు ఏదైనా చేయాలంటే... అక్కడి యువతకు ఏదైనా చేయాలంటే... ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన వందలాది బలిదానాలకు సరైన నివాళి ఇవ్వాలంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలని జనసేన - మిగతా3లో

## ఏం జరిగినా నా దారి క్లియర్

నా పనిపై నాకు స్పష్టత ఉంది: రాహుల్ గాంధీ

ఏది వచ్చినా తన కర్తవ్యం ఇలాగే ఉంటుందంటూ ట్వీట్

ఈ రోజు కాకపోయినా రేపైనా నిజం గెలుస్తుందని వ్యాఖ్య

మద్దతు తెలిపిన, ప్రేమ చూపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేత

2



## నేను తప్పు చేస్తే నా తండ్రే నన్ను జైలుకు పంపుతాడు



- తప్పుడు ఆరోపణలు చేసిన ఎవ్వరినీ వదిలిపెట్టబోనన్న లోకేశ్
- అవాస్తవ ప్రచారం చేసే వైసీపీ నేతలు, సంస్థలపై 8 కేసులు దాఖలు చేసినట్టు వెల్లడి
- నేడు అజయ్ రెడ్డి, సాక్షిలపై వేసిన క్రిమినల్ కేసుల్లో వాంగ్మూలం ఇచ్చినట్టు వివరణ

పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, మంగళగిరి

తనపై తప్పుడు ఆరోపణలు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హెచ్చరించారు. స్కిల్ డెవలప్ మెంట్ కి నిధులు మంజూరు చేయించి స్కాంకి పాల్పడినట్టు తనపై నిరాధార ఆరోపణలు చేసిన స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అజయ్ రెడ్డిపై, స్కిల్ స్కాంపై ఈడీ కొరడా అంటూ అభూతకల్పనలతో కథనం రాసి తన పరువుప్రతిష్ఠలకు భంగం కలిగించారని సాక్షి మీడియాపై మంగళగిరి అడిషినల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో లోకేశ్ క్రిమినల్ కేసులు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులకు సంబంధించి న్యాయమూర్తి ఎదుట లోకేశ్ శుక్రవారం నాడు వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం మంగళగిరి టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. "నియంత జగన్‌కి - మిగతా3లో

# విప్లవంలా మార్పు

- అప్పుడు విప్లవంలా ఒక మార్పు జరిగింది...
- ఆప్కాబ్ వజ్రోత్సవాల్లో సీఎం జగన్
- చిన్న, సన్నకారు రైతుల అభ్యున్నతికి ఆప్కాబ్ కృషి చేస్తోంది.
- ఆప్కాబ్ రైతులకు ఇస్తున్న చేయూత ఎనలేనిది
- విప్లవాత్మక మార్పులు ఆప్కాబ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి
- ఆప్కాబ్ సేవలు మరింతగా విస్తరిస్తున్నాయి
- ఆప్కాబ్ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న జగన్
- బ్యాంకు నూతన లోగో, పోస్టల్ స్టాంపును ఆవిష్కరించిన సీఎం




పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, విజయవాడ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో పర్యటించారు. నగరంలోని 'ఏ' కన్వెన్షన్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్(ఆప్కాబ్) వజ్రోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. బ్యాంకు నూతన లోగో, పోస్టల్ స్టాంపును సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఆప్కాబ్ నిలబడిన పరిస్థితి చూస్తే గర్వంగా ఉందన్నారు. ఆప్కాబ్ కార్యకలాపాల్లో పాలుపంచుకుంటున్న వారందరికీ ధన్యవాదాలు. చిన్న, సన్నకారు రైతుల అభ్యున్నతికి ఆప్కాబ్ కృషి చేస్తోంది. ఆప్కాబ్ రైతులకు ఇస్తున్న చేయూత ఎనలేనిది. విప్లవాత్మక మార్పులు ఆప్కాబ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి. ఆప్కాబ్‌తోనే రైతులకు బ్యాంకింగ్ వ్యవస్థ చేరువైంది. రైతుల అభ్యున్నతికి కృషి చేసింది మహానేత వైఎస్సార్. సహకార వ్యవస్థను వైఎస్సార్? బలోపేతం చేశారు" అని సీఎం పేర్కొన్నారు. - మిగతా3లో




## మా పిల్లి తప్పిపోయింది... ఎక్కడైనా కనిపించిందా?

- మంచిర్యాలలో పోస్టర్లు
- నాలుగేళ్లుగా పిల్లిని పెంచుకుంటోన్న పర్వేజ్ కుటుంబం
- ఉన్నట్టుండి కనిపించకుండా పోయిన పిల్లి
- నాలుగు నెలలుగా తీవ్రంగా వెదుకుతున్న పర్వేజ్ కుటుంబం
- పిల్లి ఆచూకీ చెబితే రూ.10 వేల రివార్డు ఇస్తామంటూ పోస్టర్లు

2

## చంద్రబాబు ఎంతకైనా తెగిస్తారు

- అంగళ్లులో పథకం ప్రకారమే ప్లాన్..
- టీడీపీ నేతల వాహనాల్లో గన్స్..
- 'వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంయమనంతో ఉన్నారు
- కావాలనే చంద్రబాబు గొడవలు సృష్టిస్తున్నారు
- చంద్రబాబు రెచ్చగొట్టే ప్రస?ంగాలు చేస్తున్నారు.

3



# గూగుల్ డూడుల్‌లో ఆ ఐ ఫ్రేమ్ ఏంటి?

గూగుల్ డూడుల్ చారిత్రక ఘట్టల రోజును, ప్రముఖులను, సెలబ్రెటీలను తన లోగో పేజితో సత్కరిస్తుంది. అందరికీ తెలిసిందే. కానీ ఈ రోజు గుగూల్ ఏకంగా ఐ ఫ్రేమ్‌తో సహా ఓ మహిళతో కూడిన డూడిల్‌ని రూపొందించింది. అసలు ఏంటీ ఆ ఐ ఫ్రేమ్? ఆ మహిళెవరూ?



గూగుల్ ఈ రోజు చాలా వినూత్న రీతిలో డూడిల్‌ని రూపొందించింది. ఐ ఫ్రేమ్ చుట్టూ బాణాలు మధ్యలో ఓ మహిళ రూపు ఉండేలా రూపొందించింది. ఆమె నూయర్క్‌కి చెందిన ఆల్టినా షినాసి. ఈ రోజ ఆ మహిళ 116వ పుట్టిన రోజు సందర్భంగా ఇలా డూడుల్‌తో ఘనంగా సత్కరించింది. ఆమె క్యాట్ ఐ ఫ్రేమ్ సృష్టికర్త. షినాసి ఆగస్టు4, 1907లో న్యూయర్క్ మాన్‌హట్టన్‌లో జన్మించింది. ఉన్నత పాఠశాల విద్య అనంతర చిత్రేఖనం అభ్యసించేందుకు పారిస్ వెళ్లింది. అప్పుడే ఆమెకు కళలపై ఆసక్తి ఏర్పడటం మొదలైంది.

ఆమె యూఎస్‌కి తిరిగి వచ్చిన తర్వాత పీటర్ కోప్‌ల్యాండ్‌తో కలిసి పనిచేయడం ప్రారంభించింది. ఒక రోజు వీధుల గుండా నడుచుకుంటూ వెళ్తుండగా..హఠాత్తుగా అక్కడ ఉన్న గాజు ఫ్రేమ్‌లవైపు దృష్టి మళ్లింది. అక్కడ ఉన్నవన్నీ గుండ్రటి ఆకారంలో పెద్ద ఆసక్తికరంగా లేకపోవటాన్ని గమనించింది. ఆ కాలంలో మహిళలు ధరించే కళ్ల జోడులు కేవలం గుండ్రటి ఫ్రేమ్ ఆకారంలోనే ఉండేవి. దీంతో షినాస్ మహిళలకి సరికొత్త స్టయిల్ గ్లాస్‌లతో.. తమ గ్లామర్‌ని మరింత పెంచేలా చేసేవి రూపొందించాలని అనుకుంది. అందుకోసం తన సృజనాత్మకతకు పదును పెట్టింది.

కోణాల అంచులతో కూడిన ఫ్రేమ్‌లు మహిళ లుక్‌ని మరింత అందంగా కనిపించేలా చేస్తుందని షినాసి విశ్వసించింది. అందుకోసం తయారీదారులు వద్దకు కాగితపు ముక్కలో ఫ్రేమ్ డిజైన్ డెమోలు ఇచ్చింది. అయితే వాళ్లంతా ఇందులో ప్రత్యేకత ఏమిలేదని కొట్టిపారేశారు. అయినా వెనక్కి తగ్గక తన ప్రయత్నాలు చేసుకుంటూనే పోతూ ఉంది. ఎవరో ఒకరికి నచ్చావా! అన్న ఆశతో ధైర్యంగా ముందుకు వెళ్లింది. చివరి ప్రయత్నంగా స్థానిక దుకాణ యజమానులను ఆశ్రయించి.. వారికి తన కాగితపు ఫ్రేమ్ డిజైన్ గురించి వివరించింది. వారు ఆమె నైపుణ్యాన్ని గుర్తించి మార్కెట్లోకి ఆమె తయారు చేసిన ఫ్రేమ్‌లని 'హర్లెక్విన్ గ్లాసెస్' పేరుతో తీసుకువచ్చారు. అది విజయవంతమైంది. దీంతో షినాసి పేరు యూఎస్ అంతటా నలుదిశలా వ్యాపించింది. అలా ఆమె సినీరంగంలోకి కూడా ప్రవేశించింది. అంతేగాదు 1960లో తన గురువు, మాజీ టీచర్ జార్జ్ గ్రోజ్‌తో కలిసి ఒక డాక్యుమెంటరీని నిర్మించింది. షినాసి 1995లో 'ది రోడ్ ఐ హావ్ ట్రావెల్డ్' అనే పేరుతో తన జ్ఞాపకాలకు సంబంధించి ఓ పుస్తకాన్ని ప్రచురించింది. ఆమె ఆగస్టు 19, 1999న మరణించారు.

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు బద్ధశత్రువుపై మరిన్ని కేసులు



**మాస్కో:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు బద్ధ శత్రువైన ప్రతిపక్ష నాయకుడు అలెక్సి నవాల్నీని తీవ్రవాదంతో సహా అనేక నేరాలపై ఇప్పటికే జైలు శిక్షను అనుభవిస్తున్నారు. తీవ్రవాదిగా ప్రకటించబడిన ఆయన పదకొండున్నర సంవత్సరాల జైలు శిక్షలో భాగంగా జనవరి 2021 నుండి శిక్షను అనుభవిస్తుండగా తాజాగా ఆయనపై మరిన్ని అభియోగాలను మోపి అతడి జైలుశిక్షను మరింత పొడిగించనున్నాయి క్రెమ్లిన్ వర్గాలు. ప్రాసిక్యూటర్లు అలెక్సి నవాల్నీపై మోపబడిన అదనపు కేసులు.. తీవ్రవాద సంస్థ ఏర్పాటు, నాజీ మద్దతుదారులకు పునరావాసం, తీవ్రవాదాన్ని ప్రేరేపించే విధంగా రెండు బహిరంగ సభలు, ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా నవాల్నీ అవినీతి నిరోధక నిధి పేరిట మరో సంస్థను స్థాపించడం, మైనర్లను ఉగ్రవాదం వైపు నడిపించడం (నవాల్నీ సభలకు 18 సంవత్సరాల లోపు వారు హాజరైనందుకు), తీవ్రవాదానికి ఆర్థికంగా ఊతమిచ్చేందుకు నిధులు సేకరించడం వంటి అభియోగాలను మోపారు. కొత్తగా నమోదైన కేసుల విషయమై నవాల్నీ స్పందిస్తూ ప్రజా జీవితానికి నన్ను దూరంగా ఉంచాలన్న కారణంతోనే మరిన్ని కేసులు మోపి మరో 20 ఏళ్ళ పాటు జైల్లోనే మగ్గిపోయేలా చేయాలని పుతిన్ నేతృత్వంలోని క్రెమ్లిన్ వర్గాలు చూస్తున్నాయన్నారు. తనను తీవ్రవాదిగా చిత్రీకరించి మొత్తంగా 35 ఏళ్ల జైలు శిక్ష విధించాలన్నదే రష్యా అధ్యక్షుడి అభిమతమని అన్నారు. జైల్లో ఉన్నా కూడా తన సోషల్ మీడియా ద్వారా అనుచరుల సాయంతో ఎప్పటికపుడు యాక్టివ్ గా ఉంటారు నవాల్నీ. కొత్త అభియోగాల విషయంలో క్రెమ్లిన్ పన్నుతున్న కుట్రను కూడా ఆయన సోషల్ మీడియాలో పొందుపరిచారు. స్వేచ్ఛతో కూడిన కొత్తదైన ధనిక రాజ్యానికి జన్మనివ్వాలంటే ప్రతి ఒక్కరూ అలాంటి రాజ్యం కోసం త్యాగం చేసి తల్లిదండ్రులు కావాలని కోరారు.

## సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలిపిన ప్రియాంకాగాంధీ

**పరువునష్టం కేసులో రాహుల్ కు ఊరటనిచ్చిన సుప్రీంకోర్టు**

**కింది కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై స్టే విధించిన సుప్రీం**

**సత్యమేవ జయతే అంటూ ప్రియాంక ట్వీట్**



మోదీ ఇంటి పేరుకు సంబంధించిన పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయనకు కింది కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై స్టే విధించింది. దీంతో ఆయన మళ్లీ పార్లమెంటులో అడుగుపెట్టేందుకు మార్గం సుగమమయింది. ఈ నేపథ్యంలో రాహుల్ సోదరి ప్రియాంకగాంధీ సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలియజేశారు. సూర్యుడు, చంద్రుడు, నిజం అనే మూడు ఎక్కువ కాలం దాగి ఉండవనే గౌతమ బుద్ధుడి వ్యాఖ్యను కోట్ చేశారు. సత్యమేవ జయతే అని అన్నారు. మరోవైపు సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది.

## మా పిల్లి తప్పిపోయింది... ఎక్కడైనా కనిపించిందా?




తెలంగాణలోని మంచిర్యాల పట్టణంలో ఇప్పుడో పిల్లికి సంబంధించిన పోస్టర్లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. తమ పెంపుడు పిల్లి తప్పిపోయిందంటూ ఓ కుటుంబం ఆ పోస్టర్లు వేసింది. మంచిర్యాల పట్టణానికి చెందిన పర్వేజ్ కుటుంబం ఓ పిల్లిని పెంచుకుంటోంది. గత నాలుగేళ్లుగా ఆ పిల్లి పర్వేజ్ కుటుంబంలో భాగమైపోయింది. ఆ పిల్లి పేరు ఫ్లుఫ్పీ. ఉన్నట్టుండి ఆ పిల్లి మాయమైంది. గత 4 నెలలుగా ఆ పిల్లి కోసం పర్వేజ్ కుటుంబం వెతకని చోటంటూ లేదు. దాంతో, తమ పిల్లిని వెతికి తెచ్చిన వారికి రూ.10 వేలు ఇస్తామంటూ వారు పోస్టర్లు కూడా ముద్రించి, పట్టణంలోని పలు ప్రాంతాల్లో అతికించారు.

## ఎన్నికలప్పుడు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాళ్లంతా టీడీపీకే ఓటు వేస్తారు: ఏపీ మంత్రి అప్పలరాజు

**మనవి కాని ఓట్లపై అభ్యంతరం వ్యక్తం చేయాలని కార్యకర్తలకు సూచించిన అప్పలరాజు**

**పలాసలో కార్యకర్తల సమావేశంలో కీలక వ్యాఖ్యలు**

ఏపీ మంత్రి అప్పలరాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓట్ల వెరిఫికేషన్ కు ఎన్నికల అధికారులు వచ్చినప్పుడు ఆ ఓట్లు మనవి కావు అనుకుంటే వాటిపై అభ్యంతరం వ్యక్తం చేయాలని వైసీపీ కార్యకర్తలకు సూచించారు. ఇతర ప్రాంతాల్లో ఉండేవారు మనకు ఓట్లు వేయరని, అలాంటి వారిని గుర్తించాలని చెప్పారు. వీళ్లంతా ఎక్కడో ఉంటారని, ఎన్నికలప్పుడు వచ్చి టీడీపీకి ఓటు వేస్తారని అన్నారు. ఇలాంటి ఓటర్లను గుర్తించి ఫామ్-7 రైజ్ చేయాలని సూచించారు. టీడీపీకి ఓట్లు వేసే వారి ఓట్లను తొలగించేలా పని చేయాలని చెప్పారు. పలాసలో పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు అప్పలరాజు వ్యాఖ్యలపై విపక్ష శ్రేణులు మండిపడుతున్నాయి.

## నిందితులను పట్టుకున్నారు.. చివరికి కక్కుర్తి పడి పోలీసులే అరెస్టయ్యారు!




కొచ్చి: లంచం డిమాండ్ చేశారనే ఆరోపణలపై బెంగళూరు పోలీసులను కేరళ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన కేరళలోని కొచ్చి జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఓ వ్యక్తిని కొందరు నిందితులు మోసం చేశారు. దీంతో కర్ణాటకలో ఈ ఘటనపై చీటింగ్ కేసు నమోదు కాగా ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్న నలుగురు పోలీసులు కేరళకు చేరుకున్నారు. నలుగురు నిందితులను గుర్తించిన పోలీసులు వారిని పట్టుకున్నారు. అయితే అంతటితో ఆగకుండా నిందితులను విడిచిపెట్టడానికి వాళ్లు కొంత డబ్బును డిమాండ్ చేశారు. దీంతో నిందితుల్లో ఒకడు కేరళ పోలీసులకు ఫిర్యాదు చేయగా కర్ణాటక పోలీసులను కేరళ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వాహనం నుంచి రూ. 3.95 లక్షలను కూడా స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న నలుగురు పోలీసులపై దోపిడీ ఆరోపణల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసు ఉన్నతాధికారిలో ఒకరు తెలిపారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఈ విషయాన్ని పరిశీలించడానికి కర్ణాటక పోలీసు నుంచి సీనియర్ అధికారి కొచ్చికి చేరుకున్నారు.

## అంజూ ఘటన: ఆ కుటుంబానికి ఉపాధే కరువైంది!




**జైపూర్:** మధ్యప్రదేశ్‌కు చెందిన అంజూ అనే వివాహిత పాక్‌కు వెళ్లి అక్కడే తన ప్రియున్ని వివాహమాడిన విషయం తెలిసిందే. అయితే.. ఈ ఘటనల అనంతరం అంజూ కుటుంబం స్థానికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. అంజూ నిర్వాకం తర్వాత స్థానికులు ఆ కుటుంబం నుంచి దూరంగా ఉంటున్నారట. కేవలం గ్రామంలోనే గాక ఉద్యోగంలో కూడా వెలివేతకు గురికావాల్సి వస్తోందని సమాచారం. అంజూ తండ్రి గయా ప్రసాద్ థామస్ బౌనా అనే గ్రామంలో బట్టల కుట్టే వృత్తి చేస్తున్నారు. తన కూతురు అంజూ పాక్‌కు వెళ్లిపోయిన తర్వాత ఎవరూ తనకు ఉపాధిని కల్పించడం లేదని చెప్పారు. మొదట సానుభూతి చూపిన గ్రామస్థులే.. ఇప్పుడు దూరంగా ఉంటున్నారని వాపోయారు. అటు.. అంజూ సోదరుడు, భర్తకు కూడా తమ కంపెనీల్లో ఇదే పరిస్థితి ఎదురవుతోందట. అంజూ సోదరుడు డేవిడ్ ఓ ప్రైవేట్ కంపెనీల్లో పనిచేస్తున్నాడు. అయితే.. అంజూ వ్యవహారం తర్వాత తాను పనిచేసే సంస్థ డేవిడ్‌ను ఇంటివద్దే ఉండమని చెప్పేసిందని చెప్పారు. అంజూ భర్తను కూడా ఆయన పనిచేసే కంపెనీ బెంచ్‌కే పరిమితం చేసిందట. ఏ పని అప్పగించడం లేదట. ఖాళీ గానే ఉంచుతున్నారని వెల్లడించారు. అంజూ అనే వివాహిత ఇద్దరు పిల్లలు, భర్తను వదిలి ప్రియుని కోసం పాకిస్థాన్‌కు కొన్ని రోజుల క్రితం వెళ్లిపోయింది. అక్కడే తన పేరును ఫాతిమాగా మార్చుకుని పెళ్లి కూడా చేసుకుంది. ఈ ఘటనల తర్వాత అంజూపై ఆమె తండ్రి తీవ్ర ఆరోపణలు చేశాడు. తనకు చెప్పకుండానే పాకిస్థాన్‌కు వెళ్లిందని అంజూ భర్త తెలిపారు. పాక్ వెళ్లాక రెండు మూడు రోజుల తర్వాత మళ్లీ వస్తానని చెప్పినట్లు వెల్లడించారు. అయితే.. అంజూ పాక్ వెళ్లిన తర్వాత అక్కడ ఓ రియల్ ఎస్టేట్ సంస్థ అంజూ కొత్త జంటకు భూములు వంటి అనేక కానుకలు సమర్పించారు. దీనిపై అనుమానం వ్యక్తం చేసిన మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా.. అంతర్జాతీయ కుట్ర కోణం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దర్యాప్తునకు ఆదేశించారు.

## ఏం జరిగినా నా దారి క్లియర్



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో శుక్రవారం భారీ ఊరట లభించింది. రెండేళ్ల జైలు శిక్షపై స్టే విధిస్తూ సర్వోన్నత న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ తీర్పుపై రాహుల్ గాంధీ స్పందించారు. ఏది వచ్చినా.. తన కర్తవ్యం ఇలాగే ఉంటుందని, భారత ఆలోచనను రక్షించడమే తన ఉద్దేశ్యమని ట్వీట్ చేశారు. ఆ తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ రోజు కాకుంటే రేపు అయినా నిజం గెలుస్తుందని వ్యాఖ్యానించారు. ఏం జరిగినా నా దారి క్లియర్‌గా ఉందన్నారు. తానేం చేయాలనే అంశంపై తనకు పూర్తి స్పష్టత ఉందన్నారు. తనకు మద్దతు తెలిపిన వారికి, ప్రేమ చూపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఈ తీర్పుపై స్పందించారు. సత్యం ఒకటే గెలుస్తుందని ఖర్గే పేర్కొన్నారు. ఎట్టకేలకు న్యాయం జరిగిందని, ప్రజాస్వామ్యం నెగ్గిందన్నారు. రాహుల్‌ను బీజేపీ వేటాడటం పూర్తిగా బహిర్గతమైందన్నారు. విపక్షాలను లక్ష్యంగా చేసుకునే దుర్మార్గపు ఆలోచనలను ఆపేయాలని సూచిస్తూ ట్వీట్ చేశారు. ఇప్పటికే కోర్టు తీర్పు కాపీతో లోక్‌సభ సెక్రటరీని కలిశారు కాంగ్రెస్ ఎంపీలు. ఒకవేళ వేటు వెంటనే తొలగిపోతే మాత్రం ఈ సెషన్‌కే ఆయన హాజరయ్యే ఛాన్స్ ఉంది. మణిపూర్ అంశంతో కేంద్రంపై అవిశ్వాస తీర్మానంపై మంగళవారం నుంచి చర్చ జరగనుంది. ఈ తరుణంలో రాహుల్ గాంధీకి ఊరట దక్కడంతో కాంగ్రెస్ శ్రేణులు మరింత సంబురాలు చేసుకుంటున్నాయి. సత్యమే గెలుస్తుందనే థీమ్‌తో ఆ పార్టీ నేతలంతా రియాక్షన్లు ఇస్తున్నారు. రాహుల్ గాంధీ సైతం ఈ పరిణామంపై స్పందించారు. "ఏది వచ్చినా.. నా కర్తవ్యం అలాగే ఉంటుంది. దేశాన్ని రక్షించాలన్నదే నా ఆలోచన".. అంటూ తీర్పును చాలా తేలికగా తీసుకుంటూ ట్వీట్ చేశారాయన. ఇవాళ కాకుంటే రేపైనా నిజం గెలుస్తుంది. ఏం జరిగినా నా రూట్ క్లియర్‌గా ఉంది. నేనేం చేయాలి.. నా పనేంటనే విషయంలో నాకు క్లారిటీ ఉంది. నాకు సపోర్ట్ చేసిన అందరికీ, నాపై ప్రేమ చూపించిన ప్రజలకు కృతజ్ఞతలు అంటూ పేర్కొన్నారు.

## ఇకపై పరీక్షల్లో కాపీకొట్టి పట్టుబడితే జైలుకే



**రాంచీ:** జార?ండ్ రాష్ట్ర అసెంబ్లీ గురువారం రోజున సంచలనాత్మక బిల్లును ఆమోదించింది. ఇకపై పరీక్షల్లో కాపీ కొట్టి పట్టుబడితే 10 కో ట్లు జరిమానాతో పాటు జీవిత కాలం జైలు శిక్ష కూడా విధించేలా చట్టాన్ని రూపొం దించి అమలు చేయనుంది.

**ఏమిటీ బిల్లు..**

గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అలాంగిర్ అలాం ఈ బిల్లును ప్రవేశపెట్టగా దీనిపై సుదీర్ఘంగా చర్చ కూడా సాగింది. ఇకపై ఎవరైనా పోటీ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ చేస్తూ పట్టుబడితే వారికి 10 కోట్లు జరిమానా తోపాటు జీవితకాలం ఖైదు చేసే విధంగా చట్టాన్ని రూపొందించారు. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ చేయడాన్ని క్షమించరాని నేరంగా పరిగణిస్తూ నాన్ బెయిలబుల్ కేసుగా నమోదు చేయాలని బిల్లులో ప్రతిపాదించారు.

**అనర్హులకు చెక్..**

ఆయా నియామకాలకు సంబంధించి జరిగే కాంపిటీటివ్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్న ఉద్దేశంతోనే ఈ బిల్లును ప్రవేశపెట్టినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ చట్టం ద్వారా పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ చేసేవారికి కఠినమైన హెచ్చరికలు జారీ చేసినట్టయ్యింది. ఇంతకాలం పరీక్షల నిర్వహణలో అక్కడక్కడ ఉన్న చిన్న చిన్న లొసుగులను సద్వినియోగం చేసుకుంటూ గతంలో కొందరు అభ్యర్థులు పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డారని, అందుకే ఈ తరహా కఠిన చట్టాలను రూపొందించాలని నిర్ణయించినట్లు తెలిపాయి ప్రభుత్వ వర్గాలు. మరోపక్క బీజేపీ పార్టీ ఎప్పటిలాగే దీన్నొక క్రూరమైన చట్టంగా వర్ణించింది.

**సీఎం కామెంట్..**

దీనిపై స్వయంగా జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ స్పందిస్తూ.. బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో చట్టాలను ఎలా తయారు చేస్తోందో అందరూ చూస్తున్నారని.. ఇలాంటి చట్టం చేయడం ఇదే మొదటిసారి కాదని, మరికొన్ని రాష్ట్రాలు ఈ చట్టాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నాయని గుర్తు చేశారు. అలాగే జైలు శిక్షను కూడా కుదిస్తూ మొదటిసారి పట్టుబడితే ఏడాదిపాటు.. రెండోసారి పట్టుబడితే మూడేళ్లపాటు ఉండేలా సవరణలు చేశారు.

## దుబాయ్‌లో నంది అవార్డుల వేడుకతో మాకు సంబంధం లేదు

**: తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి స్పష్టీకరణ**

**వచ్చే నెలలో దుబాయ్ వేదికగా నంది అవార్డుల వేడుక**

**ఈ అవార్డుల వేడుక రామకృష్ణగౌడ్ వ్యక్తిగతమని వెల్లడి**

**ఈ అవార్డు వేడుకలపై విచారణ జరపాలని తెలుగు రాష్ట్రాల మంత్రులకు విజ్ఞప్తి**

దుబాయ్‌లో జరగనున్న నంది అవార్డుల వేడుకపై తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి (టీఎఫ్‌సీసీ) శుక్రవారం కీలక ప్రకటన చేసింది. వచ్చే నెలలో దుబాయ్ వేదికగా నంది అవార్డుల ఫంక్షన్‌ను ప్రకటించారు. అయితే ఇక్కడ నిర్వహించే ఈ కార్యక్రమంతో ఫిల్మ్



ఛాంబర్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఇది రామకృష్ణగౌడ్ వ్యక్తిగతమని స్పష్టం చేసింది. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు ప్రభుత్వ అనుమతి లేదని వెల్లడించింది. దీనిని ఓ ప్రయివేటు సంస్థగా తెలిపింది. ఒక వ్యక్తి ఇలా నంది అవార్డులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపింది. ఈ అవార్డుల పేటెంట్ ఆంధ్రప్రదేశ్ పేరు మీద ఉందని గుర్తు చేసింది. దుబాయ్‌లో జరగనున్న ఈ అవార్డు వేడుకలపై ఉభయ తెలుగు రాష్ట్రాల సినిమాటోగ్రఫీ మంత్రులు విచారణ జరపాలని టీఎఫ్‌సీసీ విజ్ఞప్తి చేసింది.

# విప్లవంలా మార్పు..

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే..

**సహకార రంగ చరిత్రలో ప్రత్యేకమైన రోజు.**

రాష్ట్ర కోపరేటివ్ చరిత్రలో అంటే సహకార రంగ చరిత్రలో ఈ రోజు చాలా ప్రత్యేకమైనది. కారణం ఈ రోజు ఆప్కాబ్ షష్టిపూర్తి జరుపుకుంటుంది. రాష్ట్రంలో రైతులకు అండగా నిలుస్తూ.. బ్యాంకింగ్ సేవల్లో రాష్ట్ర సహకార బ్యాంకు ఆప్కాబ్ నేటితో 60 సంవత్సరాలు పూర్తి చేసుకుంది కాబట్టి.. ఈ రోజుకు ఒక విశిష్టత ఉంది. ముఖ్యంగా కోపరేటివ్ బ్యాంకు ఈ 60 సంవత్సరాల ప్రయాణం.. ఎలా ఉంది అని వెనక్కి తిరిగి చూసుకుంటే... చాలా గొప్పగా నిలబడింది అని చెప్పుకునే స్థాయిలో ఆప్కాబ్ ఉంది. ఈ సందర్భంగా రైతన్నలకు, బ్యాంకు సిబ్బందికి, బ్యాంకును సమర్థవంతంగా నిర్వహిస్తున్న యాజమాన్యానికి, బ్యాంకు కార్యకలాపాలలో పాలుపంచుకుంటున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా నా తరపున అభినందనలు తెలియజేస్తున్నాను.

ఈ రోజు మనందరికి తెలిసిన ఒక నానుడి కూడా చెప్పాలి. భారతరైతు అప్పుల్లోనే పుడతాడు.. అప్పుల్లోనే పెరుగుతాడు.. అప్పుల్లోనే తాను చనిపోతాడనే నానుడి ఒకప్పుడు ఉండేది. కారణం ఏమిటంటే.. విత్తనం నుంచి పంట కోత వరకూ అన్నింటిలోనూ రైతులకు పెట్టుబడి అవసరం. ఆ పెట్టుబడి అవసరం అయినప్పుడు దానికోసం రైతన్నలు అప్పు చేయాల్సి వస్తుంది. ఆ అప్పులకు వడ్డీలు కట్టలేక అవస్థలు పడుతున్న పరిస్థితులు వల్ల ఈ నానుడి వచ్చింది.

**విప్లవం లాంటి మార్పు...**

అప్పుడు విప్లవంలా ఒక మార్పు జరిగింది. అదేమిటంటే.. ఎప్పుడైతే రైతులకు దగ్గరగా బ్యాంకింగ్ వ్యవస్థ అడుగులు వేసిందో అప్పుడే.. రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ ఒక్క మార్పుతో వ్యవసాయంలో రైతులు నిలబడగలిగే పరిస్థితి వచ్చింది. ఈ మార్పును మరింత ముందుకు తీసుకువెళ్తూ ఈ రాష్ట్రంలో మన బ్యాంకు, రైతుల బ్యాంకు అయిన ఆప్కాబ్ అనే కోపరేటివ్ బ్యాంకు వచ్చింది. ఒక చారిత్రాతక అవసరం అయిన సందర్భంలో ఈ బ్యాంకు వచ్చింది. రైతన్నలను చేయిపట్టుకుని నడిపించింది. ఇటువంటి ఈ బ్యాంకు ఎన్నో ఒడిదుడికులును కూడా చూసింది.

**ఆప్కాబ్- వైఎస్సార్ - మార్పులు..**

గతంలో ఎన్నో ఇబ్బందకర పరిస్థితులను ఎదుర్కొన్న పరిస్థితులు ఉన్నాయి. అప్పట్లో ఇటువంటి పరిస్థితి ఉన్నప్పుడు.. నాన్నగారు, ప్రియతమ నేత రాజశేఖరరెడ్డి గారు కొన్ని విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ఆప్కాబ్‌ను నిలబెట్టడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. అప్పట్లో వైద్యనాథన్ సిఫార్సులను తాను ఆమోదించి.. సహకార పరపతి వ్యవస్థ అంటే కోపరేటివ్ క్రెడిట్ సిస్టమ్‌ను బలోపేతం చేయడం కోసం రూ.1850 కోట్లు ఇచ్చిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందింది. ఇదొక్కటే కాకుండా రైతులకు మరింత



మంచి జరగాలని 9 జిల్లా కేంద్ర సహకారబ్యాంకులు (డీసీసీబీ)కు అప్పట్లో రూ.217 కోట్లు షేర్ కేపిటల్‌గా ఇన్‌ఫ్యూజ్ చేసి సహకార రంగాన్ని ఆదుకున్నారు.

**పావలా వడ్డీ - రైతు రుణాలు..**

రైతులకు మరింత తోడుగా నిలుస్తూ.. 2008 ఖరీఫ్ నుంచి పావలా వడ్డీకి రుణాలు ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వ్యక్తి దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి గారు. నాన్నగారు చనిపోయిన తర్వాత మళ్లీ అదే ఒడిదుడుకులు ఈ సహకార రంగంలో ఎదురవడం చూస్తున్నాం. అటువంటి పరిస్థితుల్లో ఈ బ్యాంకును మళ్లీ నిలబెట్టాలి.. తోడుగా నిలబడాలని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దిశగా ఆలోచనలు చేయడం మొదలుపెట్టి.. వేగంగా అడుగులు కూడా వేస్తున్నాం.

**మరింత మెరుగ్గా ఆప్కాబ్...**

మనం అధికారంలోకి వచ్చిన వెంటనే 2019లో నాబార్డ్ కన్సెల్టెన్సీ సర్వీసు అయిన నాబ్‌కాన్స్(నాబార్డు కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైయివేట్ లిమిటెడ్) అధ్యయం చేయమని.. అప్కాబ్‌ను మెరుగైన పరిస్థితుల్లోకి ఎలా తీసుకొని పోగలుగుతామో అధ్యయనం చేయమని నాబ్‌కాన్స్ బృందానికి బాధ్యతలు అప్పగించాం. వారు దాదాపు ఏడాది టైం తీసుకుని.. ప్రతి బ్యాంకు తిరిగి ఉన్న పరిస్థితులు అన్నీ గమనించారు. కొన్ని సూచనలు, సలహాలు అందించారు. వాటిన్నింటినీ పరిగణలోకి తీసుకుంటూ రాష్ట్రంలో సహకార సంఘాలు, రైతుల ప్రస్తుత పరిస్థితి, అవసరాలకు అనుగుణంగా 1964 నాటి చట్టాన్ని సవరించాం. అనంతరం కోపరేటివ్ గవర్నెన్స్‌ను మరింత మెరుగుపరుస్తూ.. ఆప్కాబ్‌లో డీసీసీబీ బోర్డులలో ప్రొఫెషనల్స్ కూడా ఉండేటట్టుగా మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే చర్యలు తీసుకున్నాం. దీనివల్ల పారదర్శకత పెరుగుతుంది. సామర్థ్యం పెరుగుతుంది. ప్రొఫెషనల్ డైరెక్టర్లు ఎప్పుడైతే బ్యాంకుల్లో కూర్చోవడం మొదలుపెట్టారో.. అప్పుడు రాజకీయంగా వేరే అడుగులు వేసే కార్యక్రమాలు కూడా తగ్గే పరిస్థితి వచ్చింది. అదే విధంగా పారదర్శకత, సామర్థ్యం పెంచడంలో భాగంగానే... డీసీసీబీల సీఈఓల ఎంపిక కూడా రాష్ట్రస్థాయిలో ఒక కామన్ సెలక్షన్ కమిటీ ఏర్పాటు చేసి.. దాని ద్వారా చేయడం మొదలుపెట్టాం. తద్వారా డీసీసీబీల సీఈఓలను కూడా మరింత ప్రొఫెషనల్‌గా ఎన్నుకునే కార్యక్రమం తీసుకొచ్చాం. వీటితో పాటు ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం మూలధనాన్ని సమకూర్చుకోలేని డీసీసీబీలకు ఆప్కాబ్‌కు గత ఏడాది రూ.295 కోట్లు షేర్ కేపిటల్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌ఫ్యూజ్ చేసింది.

**ఆప్కాబ్ - డిజిటలైజేషన్ - కంప్యూటరైజేషన్**

ఇవన్నీ ఆప్కాబ్‌ను బలోపేతం చేసే దిశగా వేసిన అడుగులు. ఇదొక్కటే కాకుండా.. మొత్తం ఆప్కాబ్ వ్యవస్థలన్నింటిలోనూ కూడా పారదర్శకతను, సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ వ్యవస్థలన్నింటిలోనూ డిజిటలైజేషన్, కంప్యూటరైజేషన్‌ను తీసుకుని వచ్చాం. టీసీఎస్‌ను ఇన్‌వాల్వ్ చేసి ఈ ప్రక్రియను వేగంగా చేపడుతున్నాం. రాబోయే రోజుల్లో డిజిటలైజేషన్‌లో భాగంగా ప్రతి ప్యాక్‌కు పూర్తిగా అనుసంధానం అయిన వెంటనే.. పారదర్శకత, సామర్థ్యం అన్నవి గణనీయంగా పెరుగుతాయి.

**నాలుగేళ్లలో ప్రగతి...**

ఈ చర్యలన్నింటి వల్ల రాష్ట్రంలో వ్యవసాయ పరపతి సంఘాల వ్యవస్థ గణనీయంగా అభివృద్ధి చెందింది. ఏ స్థాయిలో అభివృద్ధి ఉందంటే... 2019 నుంచి ఈ నాలుగు సంవత్సరాల కాలంలో సహకార బ్యాంకుల వాణిజ్య కార్యకలాపాలు 24 శాతం పెరిగాయి. ఆప్కాబ్ లావాదేవీలు గణనీయంగా విస్తరించాయి. 2019 మార్చి 31న.. మనం అధికారంలోకి వచ్చేనాటికి రూ.53,249 కోట్లుగా ఉన్న సహకార బ్యాంకుల పరపతి ఈ ఏడాది మార్చి 31 నాటికి రూ.1,05,089 కోట్లకు చేరింది. నాలుగేళ్లలో ఏకంగా రెట్టింపు అయింది. అలాగే 2019లో రూ.13,700 కోట్లుగా ఉన్న ఆప్కాబ్ పరపతి నాలుగేళ్లలో 2023 నాటికి ఏకంగా రూ.36,700 కోట్లకు పెరిగింది. దాదాపు మూడురెట్లు పెరిగింది.

**లాభాల బాటలో డీసీసీబీలు...**

గత ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఏలూరు మినహా అన్ని డీసీసీబీలు లాభాల్లో నడుస్తున్నాయి. నిజంగా ఎంత బాగా నడుస్తున్నాయి అంటే 36 ఏళ్ల తర్వాత లాభాలు గడించిన కర్నూలు డీసీసీబీని ఇవాల మనం చూస్తున్నాం. 28 సంవత్సరాల తర్వాత లాభాలు పొందిన కడప డీసీసీబిని కూడా చూస్తున్నాం. ఈ సందర్భంగా ఇంత గొప్ప అడుగులు వేయగలిగినందుకు, వేయించినందుకు సిబ్బందికి, యాజమాన్యానికి అందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను.

**భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు...**

ఇంతకముందు నేను చెప్పినట్టుగా.. ఎప్పుడైతే డిజిటలైజేషన్, కంప్యూటరైజేషన్ పూర్తవుతుందో, ఆప్కాబ్, డీసీసీబీల బలోపేతం ప్యాక్స్(పీఏసీఎస్) వరకు తీసుకుని రావడం ఎప్పుడు పూర్తవుతుందో... అప్పుడు ఇవాళ మనం చూస్తున్న మార్పు కన్నా మెరుగైన ఫలితాలు కూడా రాబోయే రోజుల్లో చూస్తాం. దీనికోసం ప్రత్యేకంగా రూ.25 కోట్లు నిధులు కేటాయించాం.

# పుంగనూరులో రణరంగం

- మొదటి పేజీ తరువాయి

నిప్పులు చెరుగుతున్నారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ టీడీపీ అధినేత చంద్రబాబు చిత్తూరు జిల్లా పుంగనూరు బైపాస్ జంక్షన్ వద్దకు చేరుకున్నారు. భారీగా తరలివచ్చిన టీడీపీ శ్రేణులు జయజయధ్వానాలతో చంద్రబాబుకు స్వాగతం పలికారు. కార్యకర్తల ఉత్సాహంతో చంద్రబాబు సమర నినాదం చేశారు. “నేను పుంగనూరు రోడ్డుపై తిరగకూడదా? పుంగనూరు రోడ్డు మీ తాత జాగీరా? ప్రజలు తిరగబడితే మీరు పారిపోతారు” అంటూ మంత్రి పెద్దిరెడ్డిని హెచ్చరించారు. “నెత్తురోడుతున్నా నిలబడిన కార్యకర్తలను అభినందిస్తున్నా. మీ నుంచి కారిన ప్రతి రక్తపు చుక్క నా నుంచి కారినట్టే. చల్లా బాబుపై దెబ్బ పడితే నాపై పడినట్టే” అంటూ చంద్రబాబు తీవ్రస్థాయిలో స్పందించారు.

“మొన్ననే పులివెందులలో పొలికేక వినిపించా... ఇప్పుడు పుంగనూరులో గర్జిస్తున్నా. అధికార పార్టీకి దాసోహం కావొద్దని పోలీసులను కోరుతున్నా. ఇవాళ్టి ఘటనలకు ఎస్పీనే బాధ్యుడు, నేటి దాడి ఘటనపై విచారణ జరపాలి” అని చంద్రబాబు డిమాండ్ చేశారు. కాగా, పోలీసుల లాఠీచార్జిలో



గాయపడిన కార్యకర్తలను చంద్రబాబు తన వాహనంపైకి పిలిపించుకున్నారు. వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. నేను మళ్లీ పుంగనూరు వస్తా... పుంగనూరు పట్టణమంతా పర్యటిస్తా అంటూ మంత్రి పెద్దిరెడ్డికి సవాల్ విసిరారు. ఇవాళ్టి విధ్వంసానికి కారణం పెద్దిరెడ్డేనని ఆరోపించారు. ఈ విధ్వంసంలో పోలీసు యంత్రాంగం పాత్ర కూడా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాజాగా అన్నమయ్య జిల్లా అంగళ్లులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆయన ఘాటు వ్యాఖ్యలతో వైసీపీ నేతలకు హెచ్చరికలు జారీ చేశారు. టీడీపీ కార్యకర్తలు తమకు తగిలిన గాయాలను చంద్రబాబుకు చూపించగా, ఆయన ఆగ్రహానికి లోనయ్యారు. గాయపడిన కార్యకర్తలకు చికిత్స చేయించాలని చంద్రబాబు నేతలకు సూచించారు. అనంతరం తీవ్రస్వరంతో వ్యాఖ్యలు చేశారు. “ఇక్కడ ఒక రావణాసురుడు ఉన్నాడు... ఇక్కడి ఎమ్మెల్యేకి ట్యాగ్ అదే. ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని హెచ్చరిస్తున్నా. ఇలాంటి నాయకులను రాజకీయంగా భూస్థాపితం చేయాలి. పులివెందులకే వెళ్లాను... అంగళ్లుకు రాకూడదా? నేను కూడా చిత్తూరు జిల్లాలోనే పుట్టాను. పెద్దిరెడ్డి పతనం అంగళ్లు నుంచే ప్రారంభమైంది. పుంగనూరు వెళుతున్నా... అక్కడ పుడింగి సంగతి తేలుస్తా” అని హెచ్చరించారు. టీడీపీ కార్యకర్తలపై దాడులు చేస్తుంటే పోలీసులు ఏంచేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. డీఎస్పీ తన యూనిఫాం తీసేయాలని అన్నారు. బాంబులకే భయపడలేదు, రాళ్లకు భయపడతానా? ధైర్యం ఉంటే రండి... చూసుకుందాం అంటూ వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. పోలీసుల అండతో వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. తాము ఎవరి జోలికి వెళ్లబోమని, తమ జోలికి వస్తే మాత్రం వదిలిపెట్టేది లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

# నేను తప్పు చెస్తే నా తండ్రే నన్ను జైలుకు పంపుతాడు

- మొదటి పేజీ తరువాయి

మూడు కోరికలున్నాయి. అందులో మొదటిది తల్లి, చెల్లిని గెంటేయడం అయిపోయింది. రెండోది రాజకీయ ఎదుగుదలకి అడ్డుగా ఉన్న బాబాయ్‌ని లేపేశారు. ఇక మూడోది చంద్రబాబు గారిని, నన్ను ఏదో ఒక తప్పుడు కేసులోనైనా ఒక్క రోజైనా అరెస్ట్ చేయించడం. ఇది సాధ్యం కాలేదు. అందుకే నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. జగన్ లా నేను అవినీతి చేయలేదు. నీతిగా, చిత్తశుద్ధితో పనిచేస్తున్నాను. మాపై వందల ఆరోపణలు చేసి నిరూపించలేకపోయారు. పింక్ డైమండ్ మాయం, టీడీపీ ప్రభుత్వ హయాంలో 6 లక్షల కోట్ల అవినీతి, అమరావతి ఇన్ సైడర్ ట్రేడింగ్, ఫైబర్ నెట్, స్కిల్ డెవలప్మెంట్ స్కాం అంటూ వైసీపీ అనేక ఆరోపణలు చేసింది. వీటిలో ఏ ఒక్కదానిలో ఒక్క ఆధారమూ బయటపెట్టలేదు. ఒక్క కేసూ నిరూపించలేదు. మా పిన్ని చనిపోతే నాపై చాలా ఘోరమైన ఆరోపణలు చేసింది వైసీపీ. నా తల్లి, భార్య, కొడుకు దేవాన్ష్ ను కూడా ట్రోల్ చేస్తున్నారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు ఐటీ ఇన్సెంటివ్‌లు ఇచ్చానని ఆరోపించారు. విశాఖ ఎయిర్ పోర్టులో రూ.25 లక్షల స్నాక్స్ తిన్నానని తప్పుడు రాతలు రాయించారు. నాడు ఎన్టీఆర్ నుంచి నేడు నా వరకు... మా కుటుంబంపై చేసిన ఏ ఆరోపణా నిరూపించలేకపోయారు. ఇదీ మా నీతి-నిజాయతీకి నిదర్శనం. భారతదేశంలోనే ప్రతి ఏటా ఆస్తులు ప్రకటించే ఏకైక కుటుంబం మాది. జగన్ లా తండ్రి అధికారాన్ని



అడ్డంపెట్టుకుని దోచుకోలేదు. ఉదయం ఏదైనా కంపెనీకి భూమి ఇస్తే సాయంత్రం జగన్ లా కంపెనీల్లో పెట్టుబడులు పెట్టించలేదు. తప్పులు చేసిన జగన్ లా 16 నెలలు జైలుకెళ్లలేదు. జగన్ ది జైలు లైఫ్... నాది కాలేజీ లైఫ్. జగన్‌కి జైలు మేట్స్ ఉంటే నాకు క్లాస్ మేట్స్ ఉన్నారు. నా కుటుంబంపై, తెలుగుదేశం పార్టీపై విషప్రచారం చేశారు. నా వ్యక్తిత్వంపై బురద చల్లేందుకు అన్ని మార్గాల్లోనూ తప్పుడు ప్రయత్నాలు చేస్తున్నారు. తప్పులు చేయను... తప్పుడు ప్రచారం చేసే ఎవ్వరినీ వదిలిపెట్టను. అందుకే, తప్పుడు ఆరోపణలు చేసిన, కట్టుకథలు రాసిన వారందరిపైనా వరుసగా పరువునష్టం దావాలు వేస్తున్నాను. ఇప్పటివరకూ సివిల్, క్రిమినల్ కలిపి 8 కేసులు వేశాను. ఇంకా వేస్తాను. చట్టాన్ని ఉల్లంఘించి మరీ టీడీపీ కేడర్‌ని ఇబ్బంది పెడుతున్న అధికారులు, మీడియా సంస్థలపైనా న్యాయపోరాటం కొనసాగుతుంది. తప్పుడు వార్తలు రాయాలన్నా, అవాస్తవ ప్రచారం చేయాలన్నా ఒక్కొక్కడూ భయపడేలా చేస్తాను. నేను తప్పుచేస్తే నా తండ్రే నన్ను జైలుకి పంపుతాడు. జగన్ తండ్రిలా కాపాడడు. మేము ఆధారాలతో సహా జగన్ అవినీతిపై ఆరోపణలు చేశాం. యువగళం పాదయాత్రలో సాక్ష్యాలు, ఆధారాలతో వైసీపీ నేతలు, ఎమ్మెల్యేల బండారం బయటపెడుతున్నాను. ధర్మవరం కేటు గాడి బండారం ఆధారాలతో సహా బయటపెట్టాను. విజయసాయిరెడ్డి మాపై పింక్ డైమండ్ ఆరోపణలు చేశారు. జగన్ సీఎం, ఆయన బాబాయ్ సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్. వీరి దగ్గర ఆధారాలు ఉంటే పింక్ డైమండ్ గుట్టు రట్టు చేయాలి కదా! తిరుమల వెంకటేశ్వరస్వామిని కూడా రాజకీయాలకు వాడుతున్న నీచులు వైసీపీ వాళ్లు. దేవాన్ష్ ప్రతీ పుట్టినరోజుకి తిరుమలలో అన్నదానానికి ఇప్పటివరకూ రూ.3 కోట్లు దానం చేశాం. మాపైనే ఆరోపణలు చేశారంటే ఏమనుకోవాలి. జగన్ అందరిని మోసం చేశాడు. అమరావతిలో వివాదంలో ఉన్న భూమిలో పేదలకి ఇళ్ల పట్టాలు ఎలా ఇస్తాడు? మేం అధికారంలోకి వస్తే అన్ని రకాల మౌలిక వసతులతో పేదలకి ఇళ్లు కట్టిస్తాం. మంగళగిరిలో గెలవబోయేది టీడీపీనే. అందరి సంక్షేమం చూసే బాధ్యత నాదే” అంటూ నారా లోకేశ్ ఉద్ఘాటించారు.

## ‘అధికారం కోసం చంద్రబాబు ఎంతకైనా తెగిస్తారు’



**అమరావతి:** అన్నమయ్య జిల్లాలో టీడీపీ నేతలు, కార్యకర్తలు రెచ్చిపోయిన విషయం తెలిసిందే. జిల్లాలో చంద్రబాబు పర్యటన సందర్భంగా ఎల్లో బ్యాచ్ రెచ్చిపోయి కర్రలు, రాళ్లతో దాడులకు తెగబడ్డారు. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు పోలీసులు ప్రయత్నించగా వారిపై కూడా దాడులు చేశారు. ఈ క్రమంలోనే పోలీసులకు తీవ్రగాయాలయ్యాయి. అనంతరం, పోలీసుల వాహనాలకు కూడా నిప్పటించారు. మరోవైపు.. టీడీపీ నేతల వాహనాల్లో గన్స్‌ను గుర్తించి, స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. టీడీపీ శ్రేణులు దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోలీసులను జిల్లా ఎస్పీ పరామర్శించారు. ఇక, టీడీపీ నేతల దౌర్జన్యకాండపై సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. తాజాగా సజ్జల మీడియాతో మాట్లాడుతూ.. ‘వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంయమనంతో ఉన్నారు. కావాలనే చంద్రబాబు గొడవలు సృష్టిస్తున్నారు. చంద్రబాబు రెచ్చగొట్టే ప్రస?ంగాలు చేస్తున్నారు. తమ పార్టీ శ్రేణులను చంద్రబాబు రెచ్చగొడుతున్నారు. రాయలసీమలో గొడవలకు చంద్రబాబే బాధ్యత వహించాలి. అంగళుల్లో పథకం ప్రకారమే టీడీపీ నేతలు విధ్వంసం సృష్టించారు. టీడీపీ శ్రేణుల దాడుల్లో పోలీసులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. తానే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే పిచ్చితో చంద్రబాబు ఉన్నారు. అధికారం కోసం చంద్రబాబు ఎంతకైనా తెగిస్తారు’ అని ఫైరయ్యారు.

**చంద్రబాబు దూషణలు..**

కాగా, చంద్రబాబు సమక్షంలోనే టీడీపీ కార్యకర్తలు ఓవరాక్షన్ చేస్తూ వైఎస్సార్‌సీపీ శ్రేణులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఇక, టీడీపీ శ్రేణుల దాడిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో, గాయపడిన వారిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా టీడీపీ కార్యకర్తలు కర్రలతో? దాడులకు దిగారు. ఈ క్రమంలోనే వైఎస్సార్‌సీపీ ఫ్లెక్సీలను టీడీపీ కార్యకర్తలు చించేశారు. ఈ క్రమంలోనే అక్కడున్న పోలీసులను చంద్రబాబు తీవ్ర పదజాలంతో దూషించారు. గాడిదలు కాస్తారా అంటూ పోలీసులను చంద్రబాబు దూషించారు.

## ఈ రాక్షస పాలన నుండి రాష్ట్రాన్ని బయట పడేయాలి

- మొదటి పేజీ తరువాయి



అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరి జనసేన కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడుతూ... ఏపీ అభివృద్ధి చెందితే తప్ప ఇక్కడి నుండి తెలంగాణకు వలసలు ఆగవన్నారు. అందుకే ఏపీ అభివృద్ధి తెలంగాణకు అవసరమన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఏపీకి ఎంత అవసరమో.. తెలంగాణకూ అంతే అవసరమన్నారు. అందుకే తాను ఏపీ అభివృద్ధిపై దృష్టి సారించానని చెప్పారు. తాను మొన్నటి వరకు ఇక్కడకు షిఫ్ట్ కాకపోవడానికి కారణాన్ని వెల్లడించారు జనసేనాని. తాను చెన్నైలో ఉన్నప్పుడు.. హైదరాబాద్‌కు షిఫ్ట్ కావాలన్నప్పుడు బలవంతంగా రావాల్సి వచ్చామని చెప్పారు. ఆ తర్వాత మళ్లీ హైదరాబాద్ మనదే అనుకున్న సమయంలో.. మీకు సంబంధం లేదు వెళ్లిపోవాలని అంటే తిరిగి ఇక్కడకు వద్దామంటే ఎలా రావాలో తెలియదన్నారు. ఏపీ అభివృద్ధి చాలా కీలకం.. ఎట్టి పరిస్థితుల్లో ఈ రాక్షస పాలన నుండి రాష్ట్రాన్ని బయట పడేయాలి.. ఏపీ అభివృద్ధి తెలంగాణకు కూడా అవసరమన్నారు. మనలాంటి వ్యక్తులు ఈ పాలనపై ఎలుగెత్తకుంటే మనం ఆంధ్రప్రదేశ్‌ను మరిచిపోవాల్సిందే అన్నారు. కానీ ఏపీ అభివృద్ధి చెందాలంటే త్యాగం తప్పదన్నారు. ఎక్కువ మంది బాగుపడాలంటే కొంతమంది త్యాగం చేయాలన్నారు. మీరంతా త్యాగం చేయాల్సిన అవసరం లేదని, నేను త్యాగం చేస్తానని, మీరు అండగా ఉండండన్నారు. నేను నమ్ముకున్న నేల కోసం ముందుకే సాగుతానని చెప్పారు. రాజకీయాల్లో ప్రలోభాలు, భయపెట్టడాలు ఉంటాయని, వీటన్నింటిని తట్టుకొని దశాబ్దం పాటు నీతివంత రాజకీయాలు చేశామని, ఇది గర్వపడాల్సిన విషయమన్నారు. ఇందుకు జనసైనికులకు, వీరమహిళలకు సెల్యూట్ చేయాలన్నారు. తాను వరంగల్, కొత్తగూడెం వంటి తెలంగాణ ప్రాంతాలకు వెళ్లినప్పుడు యువత జనసేన జెండా పట్టుకొని బయటకు వస్తుందని, అన్నా మీరు తెలంగాణకు ఎప్పుడు వస్తారని అడుగుతారని గుర్తు చేసుకున్నారు. అయితే తెలంగాణ కోసమే తాను ఆంధ్రాకు వెళ్లినట్లు వారికి చెప్పానన్నారు. మొదట ఆంధ్రాను బాగు చేస్తే మీ ఉద్యోగాలు మీకు వస్తాయని వారికి చెప్పానన్నారు. వచ్చే ఎన్నికల్లో గొడవలు ఉంటాయని, జగన్, అతని అనుచర వర్గం రాజకీయ ఆధిపత్యం వదులుకోవడానికి సిద్ధంగా ఉండరన్నారు. కాబట్టి మనం అధికారాన్ని లాక్కోవాలన్నారు.

**ఎన్డీయేలోకి స్వాగతం..**

మనల్ని ఎన్డీయేలోకి సాదరంగా స్వాగతించారని, మనం పదేళ్లుగా చేసిన పోరాటాన్ని వారు గుర్తించి పిలిచారని పవన్ అన్నారు. పరాజయం తాలుకు నిశ్శబ్దాన్ని భరించలేమని, తనకు ఆ అనుభవం ఉందన్నారు. ఓ లక్ష్యంతో వెళ్లినప్పుడు ఓడిపోతే సమాజంపై నమ్మకం పోతుందని, కానీ తాను ప్రజల కోసం నిలబడి ఉన్నట్లు చెప్పారు. వచ్చే ఏపీ ప్రభుత్వంలో జనసేన ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుపై టీడీపీ డబుల్ గేమ్



**ఢిల్లీ:** ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుపై టీడీపీ డబుల్ గేమ్ ఆడుతోంది. బయటకు ఒకలా.. లోపల మరోలా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. లోక్‌సభలోనే ఉన్నా టీడీపీ ఎంపీలు నోరు మెదపడం లేదు. మూజు వాణి ఓటుతో టీడీపీ ఎంపీలు మద్దతు తెలిపారు. వ్యూహాత్మకంగా వ్యవహరించారని టీడీపీ వర్గాలు అంటున్నాయి. బీజేపీకి, విపక్షాలకు కోపం రాకుండా మౌన రాగం వినిపించింది. బిల్లును వ్యతిరేకించి విపక్షాలు వాకౌట్ చేయగా, మూజువాణి ఓటుతో ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు ఆమోదం పొందింది. మరో వైపు, ఏపీ ప్రభుత్వంపై ఏదో ఒక బురద జల్లి అప్రతిష్ఠపాలు చేయడానికి టీడీపీ ఎంపీలు విఫలయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవల ఏపీ అప్పులపై పార్లమెంట్ వేదికగా ప్రశ్నించి భంగపడ్డ టీడీపీ.. మరోసారి ఏపీ విషయంలో ఏదో చేయబోయి అడ్డంగా బుక్కైన సంగతి తెలిసిందే. ఏపీలో ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కపిల్ మొరేశ్వర్ పాటిల్‌కు ఫిర్యాదు చేశారు టీడీపీ ఎంపీలు.. . అయితే కేంద్ర మంత్రి ఉపాధి హామీ పథకంలో అవతవకలకు ఎటువంటి ఆస్కారం ఉండనే ఉండదంటూ కుండబద్ధలు కొట్టారు. అంతా ఆన్‌లైన్ వేదికగా చెల్లింపులు జరుగుతున్నప్పుడు అవతవకలకు ఆస్కారం? ఎలా ఉంటుందని టీడీపీ ఎంపీలను నిలదీశారు కేంద్రమంత్రి. దీంతో టీడీపీ ఎంపీలు తిరిగి సమాధానం చెప్పలేక నోరెళ్ల బెట్టారు. అలాగే టీడీపీ ఎంపీలకు నిన్న(గురువారం)కూడా భంగపాటు ఎదురైంది. ఏపీలో ఆర్థిక అవకతవకలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పట్టించుకోలేదు. నిర్మల సీతారామన్.. తన

# అన్నమయ్య జిల్లాలో చంద్రబాబు పర్యటన లో తీవ్ర ఉద్రిక్తత ..

**ఇరువురి పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు రాళ్ల వర్షం..**



అన్నమయ్య జిల్లా, పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగష్టు 04: తంబళ్లపల్లి /- అన్నమయ్య జిల్లాలో నారా చంద్రబాబు నాయుడు రోడ్ షో తీవ్ర ఉద్రిక్తత నడుమ కొనసాగింది. సత్యసాయి జిల్లా నుండి అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలానికి చేరుకోగానే అక్కడ కాపు కాసిన ఇరువురు పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు తోపులాటలతో మొదలైన ఘర్షణ తీవ్ర ఉద్రిక్తత కి దారితీసింది. టిడిపి ఇంచార్జ్ జి. శంకర్ యాదవ్ ములకలచెరువు పట్టడానికి చేరుకోగానే వైసీపీ నాయకులు ఒక్కసారిగా రోడ్డుపై చొచ్చుకు వచ్చి గో బ్యాక్ చంద్రబాబు, గో బ్యాక్ శంకర్ యాదవ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. అక్కడ నుండి ప్రారంభమైన రాళ్ల వర్షం ఒకరిపై ఒకరు విసురుకుంటూ వాహనాలపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు ములకలచెరువు పట్టణానికి చేరుకొని అక్కడ ప్రసంగిస్తూ పెద్దిరెడ్డి కుటుంబం పై విరుచుకుపడ్డారు. మేము అధికారంలోకి వస్తే నీ పని చూస్తామంటూ హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం అంగళ్లు పట్టణానికి చేరుకోగానే టిడిపి, వైసిపి పార్టీ నాయకులు పరస్పర దాడులకు పూనుకున్నారు. టిడిపి కి చెందిన బ్యానర్ లను వైసిపి కార్యకర్తలు చింపారని ఆరోపిస్తూ టిడిపి నాయకులు ఒకసారి గా రోడ్డుపై కొచ్చి ఆందోళన చేశారు. ఈ దాడుల్లో టిడిపి ఎంపీటీసీ దేవేందర్ గాయపడ్డారు.పోలీసులు సర్దిచెప్పినా రెండు వర్గాలు వినకపోవడంతో ప్రస్తుతం అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా అంగళ్లులో మంత్రి పెద్దిరెడ్డికి చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. దాక్కోవడం కాదు, దమ్ముంటే రమ్మని పిలిస్తున్నానంటూ సవాల్ విసిరారు. ఇక, చిత్తూరు జిల్లా పుంగనూరు పెద్దిరెడ్డి ఇలా కాలో చంద్రబాబు పర్యటనలోనూ టెన్షన్ వాతావరణం నెలకొన్ని నెలకొంది. చంద్రబాబు పర్యటనకు అడుగడుగున ఆటంకాలతో ముగిసింది.


# రఘునాథ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

**సంతోషం వ్యక్తం చేసిన వ్యాపారస్తులు**

**నియోజకవర్గంలోని పేద ప్రజల అవసరాల కోసం**


**ఎంతైనా శ్రమిస్తా: రఘునాథ్ యాదవ్**





శేరిలింగంపల్లి కొండాపూర్ పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగష్టు 04: నగరంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా కాలనీలలో పండ్లు కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారులు వర్షంలో తుడుస్తున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ యాదవ్ రఘునాథ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద గొడుగులను ప్రత్యేకంగా తయారు చేయించి కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్, మసీదు బండ వంటి పలు కాలనీలలో వ్యాపారస్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. అడగకుండానే తమ అవసరానికి ఉపయోగపడే గొడుగులను ఇచ్చినందుకు రఘునాథ్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ ఫౌండేషన్ మరియు యూత్ కెన్ లీడ్ సభ్యులు ధర్మ జీవన్ కుమార్, శ్రీకాంత్ నాయక్, వినోద్ రెడ్డి, ప్రసాద్, అఖిల్, గోపి ముదిరాజ్, శశి, అజాం, రాజు, పవన్ ఆధ్వర్యంలో ఉచిత గొడుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

# శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ ఆధ్వర్యంలో 85మంది కి ఉచిత గుండె వైద్య పరీక్షలు...




**గోరంట్ల,** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగష్టు 04: గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న గుమ్మయ గారి పల్లిలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయం సేవ ట్రస్ట్ చైర్మన్ దేవీ రాజుస్వామి మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు, శుక్రవారం రోజు శ్రీ మారెమ్మ దేవి,సేవట్రస్ట్, ఆధ్వర్యంలో అనంతపురం కు చెందిన సవేరా హాస్పిటల్ డాక్టర్ల బృందం చే ఉచిత గ గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేసి85 మందికి గుండె వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండెనొప్పి, చాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెల్లో మంట కలగడం, చాతిలో బరువుగా ఉండటం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చెమటలు పట్టడం ,వంటి వ్యాధులకు జి ఆర్ బి ఎస్ ,బి పి, ఈసీజీ,2 డి.ఏ కో పరీక్షలు85 మంది కి నిర్వహించారు, అవసరమైన నలుగురుకి మెరుగైన చికిత్స కోసం అనంతపురం సవేరా హాస్పిటల్ కు రెఫర్ చేయడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ దేవి రాజు స్వామి మాట్లాడుతూ ఇంతకు మునుపు కూడా ఉచిత కంటి పరీక్షలు మరియు ఆపరేషన్లు ఉచిత గుండె ఆపరేషన్లు అన్నదాన కార్యక్రమాలు ఆలయ కమిటీ తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాం. త్వరలోనే శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధ శరణాలయం మరియు గోశాల ఏర్పాటు చేస్తున్నామని, రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తున్నామని శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ దేవిరాజు స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సవేరా హాస్పిటల్ డాక్టర్ రామ్ కుమార్ నాయక్ ,కిమ్స్ సవేరా హాస్పిటల్ వారి మార్కెటింగ్ మేనేజర్ ఓబులేష్, శ్రీ మారెమ్మ దేవి సేవ ట్రస్ట్ చైర్మన్ దేవి రాజు స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# నూతనంగా ఏర్పాటు చేసిన తాజా ఫుడ్స్ టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగష్టు 04: శేరిలింగంపల్లి డివిజన్ లోగల గుల్మోహర్ పార్క్ నల్లగండ్ల ఎక్స్ రోడ్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన తాజా ఫుడ్స్ టిఫిన్ సెంటర్ ను ముఖ్య అతిధులుగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అనంతరం కార్పొరేటర్ పప్రదమంగా స్వహస్తాలతో కొనుగోలు చేసి, నిర్వాహకులను సంతోషపరిచారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కార్పొరేటర్ కి పూలబొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ, స్వయం ఉపాధి మార్గం ఎంచుకొని 10 మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు. ధరలు, నాణ్యత విషయంలో వినియోగదారుల నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులైన తండు నర్సింహా గౌడ్ కు కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీధర్ యాదవ్, వెంకట్ రమణ, జడ్పిటిసి తండు సైదులు గౌడ్, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్, పిల్లి యాదగిరి, నర్సింహా, తిరుమల చారీ, ప్రభాకర్, శ్యామ్ నిర్వహకుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి



**అమడగూరు,** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగష్టు 04: రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టిందని ఎంఈఓలు జిలాన్ భాష,పూర్ణాలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాన్నమైన విద్యను అందించాలని వారు సూచించారు. పాఠశాలలలో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ సర్వేక్షన్ ఫ్రైడే -డ్రైడే అవగాహన ర్యాలీలు




పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగష్టు 04: పాములపాడు మండలంలోని, చెలిమిళ్ళ, పాములపాడు, వేంపెంట, మిగతా అన్ని గ్రామాలలో ఫ్రైడే- డ్రై డే. (స్వచ్ఛ సర్వేక్షన్) పై పాములపాడులో శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ విద్యార్థులచే, ఇతర గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులచే అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో " ఫ్రై డే- డ్రై డే" కు సంబంధించి చెలిమిళ్ళ, లింగాల, పాములపాడు, వేంపెంట, మరియు ఇతర గ్రామ సచివాలయాల్లో ఊరంతా ర్యాలీగా తిరిగి ప్రజలకు, ప్రతి ఒక్కరికి పరిసరాలు పరిశుభ్రతంగా ఉంచుకోవాలని, అంతేకాకుండా మన చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.అని నీటిని పొదుపుగా వాడుకోవాలి ఇంటింటికి మరుగుదొడ్డి వాడుకోవాలి ఊరంతా ఆరోగ్యంగా ఉండాలి. కలుషిత నీరు తాగకుండా మంచినీటి ట్యాంక్స్ ని, మంచినీటి బావులను, వీటికి ఎప్పటికప్పుడు శుభ్రపరిచి, బ్లీచింగ్ పౌడర్ వేయటం,జరుగుతుంది. ప్రతి ఒక్కరూ మన ఇంటి ముందర చెత్తాచెదారం ఉండకుండా చూసుకోవాలి. నీటిని నిల్వ ఉండకుండా, చూసుకోవాలి. పంచాయతీ కార్యదర్శి. శివలింగం,అన్నారు ఈ వర్షాకాలంలో దోమల బారిన పడకుండా ఉండాలి అంటే, మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అంతేకాకుండా వేడి నీటిని, వేడి పదార్థాలను తీసుకోవాలన్నారు. సచివాలయం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. సచివాలయ హెల్త్ కార్యదర్శి.ఏఎన్ఎం శ్వేత, ఎం.ఎల్, హెచ్ పి, ప్రియాంక చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశాలు, నాగమణి, శ్యామల. వివేకానంద విద్యా విహార్ హై స్కూల్ కారస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్, హెడ్మాస్టర్ దేవిక, పాములపాడు పంచాయతి కార్యదర్శి డి.ప్రభాకర్, వాలంటీర్లు జంబులయ్య, రవీంద్ర, శ్రీకాంత్, గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు, గ్రామ వాలంటీర్లు,అంగన్వాడీ టీచర్స్, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని, విజయవంతం చేశారు.

# జగన్ కు అండగా నిలిచి ఆశీర్వదించాలి



**దత్తిరాజేరు,** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగష్టు 04: దత్తిరాజేరు మండలం రాజుల రామచంద్రపురం గ్రామం లోముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కోరారు. శుక్రవారం దత్తిరాజేరు మండలంలోని రాజుల రామచంద్రపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ సేవలను ప్రజలకు వివరించారు. ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, ఏఎంసీ చైర్మన్ ముత్యాలనాయుడు, పార్టీ అధ్యక్షుడు రమేష్ నాయుడు సర్పంచ్ బేబీ శ్రీదేవి పాల్గొన్నారు.

# ప్రతి డోసు టీకా వేయాలి... టీకా ప్రత్యేక కార్యమం 7 నుండి 12వ తేదీ వరకు




**పార్వతీపురం మన్యం జిల్లా** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగష్టు 04: మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమం ద్వారా పిల్లలకు ప్రతి టీకా మోతాదును తప్పక వేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. మిషన్ ఇంద్ర ధనుష్ ప్రోగ్రాంకు సంబందించిన పోస్టర్లను శుక్రవారం కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ళ పిల్లల వరకు షెడ్యూల్ ప్రకారం వ్యాధినిరోధక టీకాలు వేయాలని, ఎవైనా కారణాల వల్ల ఆ సమయానికి పిల్లలకు టీకా వేయకపోతే వారిని గుర్తించి, వారికి ఈ నెల 7 వ తేదీ నుండి 12 వరకు నిర్వహించే మిషన్ ఇంద్ర ధనుష్ 5.0 ప్రోగ్రాంలో వైద్య సిబ్బంది టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా తట్టు, రుబెల్లా మొదలగు వ్యాదులను పూర్తి స్థాయిలో నిర్మూలించడం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. 10న డీ వార్మింగ్ డే 10వ తేదీన డీ వార్మింగ్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, అదనపు ఎస్.పి డా. ఓ.దిలీప్ కిరణ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్టు అధికారి డా. ధవళ భాస్కరరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి. జగన్మోహన రావు, ఎపిడిమియాలజిస్ట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసులు విధులు సక్రమంగా నిర్వర్తించాలి

**దిశా డిఎస్పి వరప్రసాద్**



**ఓబుళదేవరచెరువు,** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగష్టు 04: ప్రభుత్వ నిబంధనల మేరకు మహిళా పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని దిశ డిఎస్పి వరప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం నల్లమాడ, ఆమడుగూరు, ఓడిసి మండలాలకు చెందిన మహిళా పోలీసులతో విధి నిర్వహణలపై డిఎస్పీ సమీక్షించారు. డ్యూటీ చార్ట్ లో పేర్కొన్న విధులను సక్రమంగా చేస్తూ గ్రామీణ మహిళల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రానున్న ఎన్నికల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సై గోపి, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# సచివాలయ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే



**దత్తరాజేరు,** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగష్టు 04: దత్తిరాజేరు మండలంలోని రాజుల రామచంద్రపురం లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముత్యాల నాయుడు, ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, సర్పంచ్ బేత శ్రీదేవి, ఎంపీటీసీ బాలి జయమ్మ, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, మండల పార్టీ అధ్యక్షుడు కడుబండి రమేష్ నాయుడు, బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమమైనింగ్, తెల్లరాయి తవ్వకాలుచేస్తే చర్యలు తప్పవు-ఎస్ ఐ చల్లా వాసు



**సైదాపురం,** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగష్టు 04: ప్రభుత్వ నిబందనలు పాటించకుండా అక్రమ మైనింగ్ తెల్లరాయి తవ్వ కాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సైదాపురం ఎస్ఐ చల్లావాసు హెచ్చ రించారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మీడియా తో మాట్లాడుతూ సైదాపురం మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఎవ్వరైనా అక్రమంగా మైనింగ్ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని హెచ్చరించారు. అదే విధంగా గ్రామాలలో పట్టా ,ప్రభుత్వ భూములలో అనుమతులు లేకుండా తెల్ల రాయి తవ్వకాలు నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకొని వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంగా పరిమితి మించి నిబందనలు విరుద్ధంగా టిప్పర్లు అధిక లోడ్ లతో రాయిని తరలించడం వలన రోడ్డు పై వెళ్ళే పాదచారులు, ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

# పోరాం గ్రామంలో రైతులు కు ప్రకృతి వ్యవసాయ కషాయాలు తయారీ



**మెంటాడ, జనసేన ప్రతినిధి ఆగస్టు,04**:మెంటాడ మండలం పోరాం గ్రామంలో శుక్రవారం ఎన్ పి ఎమ్ షాపు వద్ద 200లీటర్లు దశపర్ణికషాయం తయారీ చేయడం జరిగింది బ్రహ్మాస్త్రం అగ్నాస్త్రం బదులుగా దశపర్ణికషాయం పనిచేస్తుంది, అన్ని రకాల పంటలు లో రసం పీల్చే పురుగులు కు తెగుళ్ల కు సమర్థవంతంగా పనిచేస్తుంది. ఏం టి తులసి,సి ఆర్ పి దేవుడు రైతులు కు అవగాహన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి లు సి హెచ్ కృష్ణ, లక్ష్మి , ఈశ్వరావు,అచ్చింనాయుడు మహిళలు తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు.